చము విషము కాఫీలో కలిపి నాపిల్లకు త్రాగించితిని. నేనుకూడా త్రాగితిని. నాపిల్లచనిపోయినది. నేనుకూడా జనరల్ ఆస్పటలలో మరణమునకు సిద్ధముగా నునాను. కొంచము సేపటిలో నీకీవుత్తరం వ్రాసి ముగించితిని. నీస్నేహితుడు కేశవుడు. నేనావుత్తరం చదవగానే సైకిలుమీద కంగారుతో ఆస్పటలకు వెళ్లితినికాని లాభములేకపోయెను. అప్పటికప్పుడే కేశవుడు చనిపోయెను.

నేనువిచారముతో యింటికివచ్చి నాకుర్చీలో కూర్చొని ఏమియుతోచక హిందూపేపరు తిరుగవేయుచుంటిని ఒకవైపునపెద్ద అక్షరములతో మురళీసుందరములకు మెడ్రాసులో సెకండు మేరేజీ అయినది నేనప్పుడు ఆశ్చర్యపడితిని. పశ్చాత్తాపపడజొచ్చితిని.

# నా హాలిడే లైఫ్

పసుమర్తి పార్వతీశం,

మావూరు పల్లెటూరుకాకుండా, పట్నవాసంకాకుండా మధ్యరకంగావుంది. స్కూలుఫైనలుపరిక్ష పేపర్లన్నీ బాగావ్రాసి సెలవల్లో మావూరికివచ్చేసేను. నాడియర్ ఫ్రెండు మోహన్నికలుసుకుని చాలారోజులైంది. వాడిదగ్గరనుంచివిశేషాలేవీ తెలియటంలేదు. చదువుకునేటైంలో మావాడిస్టడీ రూములో కేరంబోర్డుకి, ప్లేయింగుకార్డ్సుకి లోపంలేదు. రోజూ పదిమంది తక్కువకాకుండావుండేవారు స్నేహితులు, యీసంగతులన్నీ జ్ఞాపకంవచ్చేయి. స్మోకింగు మానేసి రెండునెల్లలాఅయిందో నాకే తెలియదు. ఆక్కడివేషాలన్నీ మానేసి పిల్లిలాగున్నా నింటిదగ్గిర.

మానాన్నగారు పూర్వకాలపు మనిషి. బహు చాదస్తుడు. కాఫీతాగడంకూడా మానిపించేసేరు. పంట్లాములు, గూడకట్లూ అంటే సుతలంయిష్టంలేదు. యింక యేమంటారయ్యా అంటే, రకరకాల హెయిరాయిల్స్‌తో పెంచిన జుట్టు తీయించేసి పిలకుంచాలట? బోలెడుడబ్బుతగలేసి కుట్టించుకున్న పంట్లాములవతలపారేసి, బిళ్ళగోచీతోటి పంచికట్టాలట, పొద్దున్నా సాయంత్రింకూడా సంధ్యావందనం చెయ్యాలట' యివన్నీ చెపుతూంటే నాకూరికే ఒళ్ళుమండి కొడదామా అన్నంతకోపం వచ్చింది. కాని పెద్దవారని వూరుకున్నాను. యీవిధంగా యింట్లో సతనిత్యం దెబ్బలాటలు జరుగుతున్నాయి. మా అమ్మ ధర్మమా అని ఏదో ఎస్. ఎస్. ఎల్. సి. దాకా యీడ్చేను.

యింట్లోకి నామేనల్లుడు రామం ఒకమాటం దర్శి చూతామనివచ్చేడు. దేవుడులాగ వచ్చేవు రాబాబూ కాలక్షేపం అవడానికని, రోజూ జరుగుతూండే ఫార్సులన్నీ ఒకరోజున పొలాల్లో కిషికారెత్తూ ఏకరువెట్టేను. ,,నాన్సెన్సు! పట్టి బ్రూటురా తాతయ్య! అతని మాటలాట్టే కేర్ చెయ్యకన్నాడు రామం.

నేనూ మా రామం సాపాటుచేసి సావిట్లో తమలపాకు లేసుకుంటూ కూర్చున్నాం. పిచ్చాపాటీ మాట్లాడుతూ యింతట్లోకి తలుపు చప్పుడైంది.

,,ఏమండోయి!''

''...............''

,,అప్పయ్యదీక్షితులుగారూ!''

‚‚యెవరువారు?’’

‚‚అబ్బాయిగారికి వుత్తరం’’

ఆమాట్న గబగబా వెళ్ళి వుత్తరం పుచ్చుకొన్నాను. తీసిచూస్తే యిలాగుంది.

మిత్రమా!

మనమిద్దరమూ పరీక్ష పాసయినాము. మనస్నేహితులందరూ పాసయినారు. నేనునీకు చెప్పినప్రకారము రేపురాత్రి ట్రయినుకి వస్తున్నాను. స్టేషనుకి రావలెను.

ఇట్లు నీప్రియస్నేహితుడు,
మోహన్

దీనిని చదవగానే నాకు పట్టలేనిసంతోషం వచ్చింది. అనుకున్నప్రకారము మోహనుకూడా వస్తున్నాడని మారామంతో చెప్పేను. తర్వాత మానాన్నగారికి చదివి వినిపించేను. ఆవేళ మా అమ్మ తలంటి నీళ్ళోసింది. మారామం నేనూ కలసి జేబులో కొంచెం చిల్లరివేసుకుని సాయంకాలం బయల్దేరాం కాఫీకి. స్వల్పంగా టిఫినుతీసుకుని, రెండు సైకిళ్ళద్దికు పుచ్చుకొని తిరిగేసేం పూరంతా. యింటికొచ్చి మా అమ్మచేసినపిండివంటలతోటి భోజనంచేసి కరణంగారబ్బాయితోటి చెప్పడానికెళ్ళేం. వాడు సామాన్యుడా! టీపార్టీ చెయ్యాలని బలవంతపెట్టేడు. సరే బాబూ రేపుదాఖలుచేసుకుంటానని తప్పించుకొచ్చేం.

యింటికొచ్చి పడుకున్నాం రామం నేనూ ఓమంచం మీద మోహనెవడ్రా యని అడిగేడు రామం. దానితోటి వాడికీనాకూవుండే ఫ్రెండుషిప్పూ, వాడిస్టోరీ యిదంతా చెప్పుకొనేసరికి తెల్లారిపోయింది.

యీరోజున నాస్నేహితుడొకడు వస్తున్నాడని మా అమ్మతో చెప్పిబొబ్బట్లూ, పులిహోరచేయించేను. ‘‘యెవరబ్బాయిరా అతను’’ అని మానాన్నగారడిగితె ,‘మా కాలేజీ లెక్చరర్ గారబ్బాయి, చాలమంచివాడు, అతనే నన్ను ప్యాసు చేయించేడని’’ కోసేను.

నేను మారామంకలసి ఒక వంటెద్దుబండిబేరమాడి స్టేషనుకి అయిదుగంటలికే వెళ్లికూర్చున్నాం, ‘‘మా క్లేసుమేటు ఒకతుంది రామం! అది పాసయిందో లేదోనని చాలా ఆతురతగా వుంది నాకు, మనవాడు త్తరంలో రాయకపోడం చేత వూరికే మనస్సు పీకుతోందిరా’’

‘‘సరే! దానిపేరెవ రేమిటి?’’

‘‘పద్మ’’

‘‘మనవాడొస్తున్నాడుకాదు। ఏంజరిగిందో చెపుతాడు.

‘‘మాస్త్రీటులోనేరా! దానిబసకూడాను. అప్పుడప్పుడు నోట్సు అవీ పట్టుకొస్తూండేవాడు మనవాడు. మాయిద్దరితోటీనూ•త్రం అప్పుడప్పుడింటి దగ్గర మాట్లాడుతూండేది. కానీ యెవరు చూసిపోతారో అని కొంచెం పక్కబెదురుగా వుండేదినాకు. బస్తీకాదురా మరి? మోహన్గాడు మాత్రం ధైర్యంగావెళ్తూ వుండేవాడు.

‘‘అదిగో! వస్తోంది ట్రయిను, లైటుకనిపిస్తోంది. నాకు చెప్పేవేకాదేమిట్రా యీనాగతినాళ్ళనుంచీ! పద పద’’

రైలాగింది, వచ్చిన ప్యాసింజర్లలో మావాణ్ణిపట్టుకుని సూటుకేసు బండిలో పెట్టి ముగ్గురంకూర్చుని తోలమన్నాం బండి,

‘‘మనంకలుసుకొని చాలా రోజులయిందిరా మోహన్, మన ఫ్రెండు పద్మ పరీక్ష యేమయిందిరా? లెటరులోరాసేవుకాదు.

‘‘ఓరి వెర్రిమొహం! లెటరు[illegible] ఆసంగతి రాస్తే, మీఫాదర్కి తెలిస్తే తిట్టరా! పేసయిం

డిలే! దాని నేటివ్‌ప్లేసు మీవూరికి నాల్గుమైళ్ళుందిట కాదూ?"

"ఏమో! నేనెరగను. వుంటేయేమంటావు?"

"అబ్బే యేమీలేదు! సెలవల్లో దానివూరికిరమ్మని బలవంత పెట్టింది. ఒకరోజున. అలాగే వస్తానని ప్రోమిస్ చేసేను. మనంతప్పకుండా వెళ్లాలి.

"నేనెందుకు? నిన్నొక్కణ్ణేగారమ్మందన్నావు'

"లేదు, లేదు, నిన్నూతీసుకురమ్మంది."

"ఆ! అలాచెప్పుమరీ! నేనుగంపంతాస పెట్టుకూర్చున్నాను. యెప్పుడు చూద్దామాఅని, సరే! యిక్కడికిదగ్గరే అంటున్నావుకూడా రేపు వుదయాన్నే టిఫెనుతీసుకొని బయలుదేరుదాం జట్కామీద"

బండివాడు:— "ఓవ్! ఓవ్! చో! చో —"

"అదేమిరా! అపేవుబండి ?"

"అయ్యబాబో! కబుర్లసందణ్ణే మరిసిపోనుర్రి కావోసును, యిల్లొచ్చింది.. దిగండి. రేపుబండి కావాలంటేనుర్రి. రావాబాబో అబ్బాయిగోరూ?"

రామంమెల్లిగా —"స్సు— ఒరేయి పీదుంపతెగ, కేకలేస్తావేమిటి బండిఅక్కర్లేదేమీలేదు. పో, యివిగోడబ్బులు,"

లోపలికి వెళ్లిపెట్టి జాగ్రత్తచేసి, చొక్కాలు, కోట్లు చిలక్కొయ్యనితగిలించి అరుగుమీద కూర్చునిమాట్లాడు కుంటూంటే భోజనానికి రమ్మని కేకేంసింది. మాఅమ్మ మానాన్నగార్కి నల్లమందలవాటుచేత పెందలాడే అయిపోతుంది భోజనం. అనిలేచాం ముగ్గురుం, యింగ్లీషూ అదీ మాట్లాడుకోడం బాతాఖానీలు మానాన్నగార్కి గిట్టటం లేనట్టూ, మోహనువచ్చేడని విసుక్కుంటూ నక్షట్లు కనిపెట్టేను.

మర్నాడు ముగ్గురుం సూట్లువేసి కాఫీహొటల్కి వెళ్ళి టిఫెనుతీసుకొని ప్రోగ్రాం సంగతాలోచించేం. "యింటిదగ్గిర చెప్పలేదురా! రామం నువ్వెళ్లి త్వరగావచ్చేయ్యి! మాఅమ్మతోటే చెప్పుసుమీ! స్నేహితునివూరు వెళ్తున్నామని కోసెయి యీవేళకివస్తే వస్తాం లేకపోతేపొద్దున్నొస్తామనిచెప్పు. యీహొటలులో నేవుంటాం "యింతలోనూ వకజట్కామాట్లాడేం. నాల్గుకిళ్ళీలు, ఒక పేసింగ్ షో సిగరెట్టుపెట్టి వుచ్చుకున్నాం వెళ్ళేది స్నేహితురాలుదగ్గరకి, వట్టిచేతులతో వెళ్తే ఏమనుకుంటుందోఅని రెండుమల్లెపూదండలు, దమనంకట్టా వుచ్చుకున్నాం వేసినబేలు పడిందిరాలంటూ చక్కావచ్చేడు రామం, ముగ్గురుం జట్కాలో సరకాయించుకుని పోనీవోయి అన్నాం యిల్లానవాలుచెప్పి.

పూరువచ్చేసేం. యిల్లుమాత్రం సరిగ్గాతెలియక, అక్కడ ఒకతాతగారు నూతిదగ్గరస్నానం చేస్తూవుంటే ఆయన్నికనుక్కొని రమ్మన్నాం రామాన్ని.

స్కూలుఫైనలు చదువుతూన్నపద్మ, తండ్రి లేడట అని అడగ్గానే చెప్పేడాయన. ప్రక్కసందులో మొదటిల్లని బండిఆపేడు. మొదట నువ్వెళ్ళరా అంటే నువ్వెళ్ళరా అన్న రకంలోకిదిగేం. ఒక దాసీది అరుగులు తుడుస్తూంటే మోహన నడిగేడు తెగించి "పద్మవున్నదా" అని

"వున్నారండీ; పెరట్లో తలన్నీళ్లోసుకుంటున్నారని" సమాధానంయిచ్చింది.

"మీపేరెవరండీ బాబూ? అమ్మాయిగారికి చెప్పొస్తాను."

"మోహనూ అతనిస్నేహితులూ అని చెప్పు'

"అమ్మాయిగారూ యెవరో మోహంగారంటండీ మీకోసరం వచ్చేరు."

"మోహనా? నాగది తలుపులుతీసి కుర్చీలు సర్ది కూర్చోపెట్టి వస్తున్నానని చెప్పు."

486

యింతలోకే బండివాడికి డబ్బులిచ్చి పొమ్మన్నాం.

యిలారండి బాబూ! కూర్చోమన్నారు. వస్తున్నారు. ఆగదిలో కూర్చోండి."

"హాలో! ఫ్రెండ్సు! లేటుచేసినందుకు ఎక్స్క్యూజ్ (Excuse) చెయ్యాలి"

అంటూ రవికతొడుక్కోకుండా బాడీతోటే, ఆ వదులుజడతోటే, పాము మీసములావున్న సిల్కులంగాతోటేవచ్చిమమ్మ వెల్‌కము చేసింది.

"నెవ్వరుమైండ్ (Never mind) పద్మా! తలంటిపోసుకున్నావు. యివిగో ఫ్లవర్సు (Flowers)" అని చేతికిచ్చేను.

"మెనీ థాంక్సు (Many thanks)" అని అందుకొని లోపలికివెళ్లి ముగ్గురికీ పరాడుకప్పులతో కాఫీ తెచ్చి టేబిలుమీదపెట్టి పుచ్చుకోవాలని బలవంతంచేస్తే ఆరగించేం మేము. అక్కడనుంచి చాలాసేపు బాతాకానీ వేసేం.

భోజనంకూడా బలవంతంమీదచేసేం. పద్మ తల్లికి కొంచెం నుస్తీచేస్తే మేనమామగారి వూరు వెళ్లిందట. అందుచేత పద్మా దాసీది వున్నారింట్లో. అయితేమాత్రం నామట్టుకి అమృతంలాగుంది వంట ఆ సున్నితమైన చేతులతోచేస్తే, భోజనానంతరం పేకాటమొదలెట్టేం సాయంత్రందాకా.

"రాత్రి సినీమాకు వెళదామురా! వచ్చినవాళ్లం యెలాగవచ్చేం. యీవేళ కిక్కడ పడుకుని రేపు పొద్దున్నేపోదాం" అన్నారుమోహనరామం,

"నేనురానురా! నాకుతలనొప్పిగావుంది! మీరిద్దరూ వెళ్ళిచూసి పెందలాడేరండి." అన్నాను.

నిజమే అనుకొనిపోయారు. తల నొప్పిగా వుందని సినీమాకివెళ్ళకుండా వంకపెట్టి వుండిపోవడం; నాకొంటిపన్ల అన్నీచూచి గ్రహించింది విషయం.

"యిదేనా మీావూరు? నాకుచెప్పవే కావు? నాకుతెలుస్తే రోజూ వకమారు షికారుగావద్దును."

"అబ్బా! వూరుకోండీ! అంతా మోటపరాచకం."

"అయితే రావద్దంటావా?"

"ఊరికేఅన్నాను. రోజూరావాలిమీరు. మా అమ్మలేనన్నాళ్లూ."

"రోజూ మాటచూసుకొందాం? యీవేళ ............"

కాస్సేపటికి కునుకట్టింది నాకు. నాకు కాలేజీలో మేష్టరీపదవి దొరికింది. ఫస్టుఫారానికి జాగ్రఫీ చెప్పాలి. క్లాసులో కుర్రాళ్ళని ప్రశ్నలడుగుతానని చెప్పేను. పెద్దపెద్ద ప్రశ్నలడిగితే సమాధానం చెప్పలేమన్నారు.

"సరే! ఓకేం! ప్రపంచము యెలాగున్నది?

ఒకడు—"యిప్పుడు ప్రపంచమంతా మారిపోయిందండి" అంటూ మొదలెట్టేడు.

"ఛీ! పోలికలో యెలాగుందిరా? ఆలోచించు నువ్వు?

మరొకడు—"తలపాగాతిసేస్తే మీాగుండులాగుందండీ."

నాకు పట్టరాని కోపంవచ్చింది. ఒక్కలెంపకాయి యిద్దామని దగ్గరకువెళ్లి బాదేను. "ఏమిటిదీ! అయ్యో! అని కంగారుగా పక్కలోనున్న పద్మజుట్టు సవరించుకొంటూ నన్ను లేపేసింది.

ఆకలంతా చెప్పేను. నాకేనవ్వొచ్చింది. యింతలోకే సినీమానుంచి వీళ్లిద్దరూ వచ్చిపడుకున్నారరుగుమీాద.

తెల్లవారింది. బండొకటికట్టించుకొని ముగ్గురం బయల్దేరాంయింటికి. రాత్రిజరిగినసంగతి వీళ్ళతో చెప్పేను. రెండుచేతులతోటి కడుపట్టుకుని అదేనవ్వు. ‚‚మీనవ్వుకేమిగానీ యిక్కడికి వచ్చినట్లు తెలియనియ్యకండేసుమీ మానాన్నగారికి? ఆయనకి అసలు ముక్కుని మాడుతట్టల కోపంవుంటుంది. యీసంగతి మీకూ, నాకూ, యీనెరజాణకీ తప్ప యింకెవ్వరికీ తెలియదు. మానాన్నగారికి తెలిస్తే ముక్కుపొడుం నూరుకునే కర్రపట్టుకొస్తారు.

# సిల్కు సూట్.

కొవ్విడి సత్యసుందరరావు.

నాకు ఉండ్రాళ్ళంటే చాలఇష్టం. విఘ్నేశ్వరుని చవితి వెళ్ళి 5,6 మాసాలయింది. ఇంతట్లో ఎలాగరా ఉండ్రాళ్లుతినడం అని ఆలోచిస్తున్నా. నాపరీక్ష పేసయిందని కబురొచ్చింది. దొరికిందిరా సందనుకొన్నాను. నాకు విఘ్నేశ్వరుని మీాదకన్న ఉండ్రాళ్ళమీాదే భక్తెక్కువలెండి. బాబోయి తూబొడ్డు లెంపలు వాయించుకొంటా అలాంటే విఘ్నేశ్వరుడు పీబ్బద్దలుగొడతాడు. నాడిదుంపతెగ వాడసలే మంచివాడుకాడుకూడాను. విఘ్నేశ్వరుడంటే నాకు మాచెడ్డభయం ఎప్పుడుపడతాడో మీాదని ఆబొజ్జతో. చంద్రుడు వీణ్ణిచూచి నవ్వుతేనే అంతకోపమొచ్చింది. మన మిలావ్యాఖ్యానాలు చేస్తే ఎంత కోపమొస్తుందో. బాబోయి వీడికిఉండ్రాళ్ళు పోస్తానన్నా, పొయ్యకపోతే వచ్చేపడుపరీక్ష ఫెయిల్ చేస్తాడేమో, బాబోయి వీడికి రొఖంగానే పారెయ్యాలి ఓపథమో అరవమో ఉండ్రాళ్ళు అరువుపనికిరాదు వాడికి అనుకుంటున్నా. ఇంతట్లో విఘ్నేశ్వరుడు ప్రత్యక్షమయ్యాడు పెద్దతొండము పెద్దబొజ్జతో, ఓఎలకపిల్లమీాద. నేను విఘ్నేశ్వరుణ్ణి చూడగానే నమస్కరించాను మళ్ళా నమస్కరించాడాయన. నేను ఆయనని తీసికెళ్ళి నారూములో కూచోబెట్టేను.

విఘ్నేశ్వరుడు ‚‚ఒరేయి కొంచెం మంచినీళ్లు ఇయ్యరా,' అన్నాడు, ఇచ్చేను రాగిచెంబుతో.

‚‚వెధవరాగిచెంబుతో ఏమిటిరా వెండికప్పుతో ఇయ్యకూడదురా ఒరే ఎంచేతంటే అలా అన్నాను చెబుతావిను. మేముకూడా సివిలిజేషన్ నేర్చుకుంటున్నాము. మానాయన ఇప్పుడు విబూదిపూసుకోడం మానేశాడు. ఫేస్‌పౌడరద్దుకుంటాడు లేకపోతే స్నోపులుముకుంటాడు. ఆయనకూడా ఇప్పుడు జటలుతీసేసుకొని క్రాపింగెట్టుకున్నాడు. పొద్దున్నేలేచి బెడ్ కాఫీ తాగేస్తాడు. లేకపోతే 5,6 ఇడ్డెన్లు కొట్టేస్తాడు. తరువాతమంచినీళ్ళక్కించేస్తాడు. ఇపుడు ఆయన చర్మంకప్పుకోటంలేదు. పంచి సైకల్‌కట్ కడతాడు కాలికి ప్లెక్సుబూటు తొడుగుతాడు పైనషర్టు వేసుకుంటాడు జెన్నిసుకాలరిది. చొక్కాలు చెవులకు క్రిమెన్సు పిన్నుతగిలిస్తాడు. తరువాత సభచేస్తాడు. మునుపు స్మశానాల్లో ఉండేవాడు మాబాబు. ఇప్పుడవి వదిలేసి డార్జిలింగు కొండమీాద పెద్దమేడ కట్టించి అందులో ఉన్నాడు. మానాయనగారి అకుథం శూలం అసలు. ఇప్పుడాయన పిస్తోలు, వాడుతున్నాడు. మీాల్సు[illegible] మార్చేశాడు కంప్లీటుగా. ఇపుడు బంగాళాదుంప వేపడం